# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**



కుప్పం పట్టణం మూడవ సచివాలయ పరిధిలో మండల తాసిల్దారు చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, రామకుప్పం మండల టిడిపి అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేయగా కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, సురేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కో ఇన్చార్జి తిరుమ గళ్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు మంజునాథ్ తదితర నాయకులు, రేషన్ షాప్ డీలర్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉన్నతోత్సాహాలతో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 04:**

కుప్పం పట్టణంలోని కుప్పం పబ్లిక్ స్కూల్ నందు గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తమ గురువుల పట్ల అచంచల అభిమానాన్ని ప్రదర్శించారు. విద్యార్థులచే వేయబడిన నాటకం, బ్రహ్మంజలి కూచిపూడి నృత్యం, విద్యార్థులు కేరళలో జరుపుకునే "ఓనం" సందర్భంగా చేసే తిరువందకళి అనే నృత్యాన్ని చక్కని హావభావాలతో, చూడ చక్కని రీతిలో ప్రదర్శించారు. వివిధ రకాల నాట్య ప్రదర్శనలు విద్యార్థులచే ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్ పర్సన్ ఎన్. శాంత నాగరాజు, ప్రధానోపాధ్యాయుని వి. దమయంతి, ఉప ప్రధానోపాధ్యాయుని బి. ప్రియ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఛైర్‌పర్సన్ ఎన్.శాంత మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆధునిక సమాజ నిర్మాతలని, విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే శిల్పులని ఉపాధ్యాయులను కొనియాడారు. ఉపాధ్యాయులకు వివిధ రకాల ఆట పోటీలను నిర్వహించారు. కార్యక్రమాన్ని జాతీయ గీతాలాపనతో ముగించారు.

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**

కుప్పం 11వ క్లస్టర్ పరిధిలోని తొమ్మిదవ వార్డ్ మోడల్ కాలనీలోకొత్తరేషన్ కార్డులు డిజిటల్ పద్ధతిలో మంజూరు జేశారు. ఈ సందర్భంగా ప్రజలకి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. టీడీపీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ కన్నా కోక్లెస్టర్ తిరుమగళ్ యూనిట్ ఇంచార్జ్ మనీ,నబి, వార్డు పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్ బూత్ ఇంచార్జ్ గని ఉల్లా, కౌన్సిలర్ క్యాండిడేట్ నాగభూషణం ఎస్టీ నాగ భూషణం,ఎక్స్ వైస్ సర్పంచ్ సోమశేఖర్, మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ అస్లం,కోబూత్ ఇంచార్జ్ అంజద్,ప్రధాన కార్యదర్శి ఫరూక్ యూత్ ప్రెసిడెంట్ లోకి ఐ టిడిపి అధ్యక్షులు ఫై రోజ్ మహిళాఅధ్యక్షురాలు షహనాజ్ స్థానిక లీడర్లు ప్రకాష్ డీలర్ షాప్ హరి స్థానిక సచివాలయం సిబ్బంది, సంఘమిత్రాలు పాల్గొనడం జరిగింది.

## రెస్కో చైర్మన్‌ను సంబంధించిన టిడిపి నాయకులు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**

కుప్పం రెస్కో చైర్మన్ ప్రమాణ స్వీకర్ కార్యక్రమంలో రెస్కో ఛైర్మెన్ విజి ప్రతాప్‌ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ మాజీఎంపీటీసీ ఉమాపతి నరేష్ పాల్గొన్నారు.

## రెస్కో డైరెక్టర్‌గా తులసి నాథ్ ప్రమాణ స్వీకారం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**




కుప్పం విద్యుత్ సహకార సంఘం (రెస్కో) నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. చెరువు కట్ట నుండి భారీ ర్యాలీతో ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభలో రెస్కోప్ చైర్మన్ ప్రతాప్, కుప్పం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి తులసి నాథ్, డైరెక్టర్‌గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. రెస్కో పాలకవర్గం భాధ్యతతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని, రైతులకు సేవలను విస్తృతంగా అందించాలని స్పష్టం చేశారు.

### అట్టహాసంగా పెనుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ

# నూతన పాలవర్గం ప్రమాణస్వీకారం





**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**

అట్టహాసంగా పెనుమూరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం పెనుమూరులోని మార్కెట్ యార్డ్ కార్యాలయం ఆవరణలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.వి థామస్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు అయిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరులై నాదన్ , డైరెక్టర్లు లోకమ్మ, దేవరాజు, కోదండ రెడ్డి, నీయాజ్ అలీ, గిరీష్మ, అరుణ, రేణుక, జ్యోతి, శ్యామల, భార్గవి, దుర్గాప్రసాద్, చారుమతి, సుబ్రహ్మణ్యం నాయుడు, వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తోనే వ్యవసాయ మార్కెట్ గిడ్డంకులు అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం పెనుమూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు రైతులతో సమన్వయంతో ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులను రాజును చేయడమే తెలుగుదేశ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. కూటమి పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజన్, మాజీ జడ్పీ చైర్మన్ గిరవాణి చంద్రప్రకాష్, మహిళా అధ్యక్షురాలు అరుణ, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో నేరాల నియంత్రణకు విసుబుల్ పోలిసింగ్



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04 :**

రేణిగుంటలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విసుబుల్ పోలిసింగ్ చేపట్టారు. అర్బన్ సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో ఎస్ఐ నాగరాజు, ట్రయిని ఎస్ఐ స్వాతి, పోలీసు సిబ్బంది. గురువారం సాయంత్రం వీధుల్లో నడుచుకుంటూ పర్యటించారు. పట్టణంలో పెరుగుతున్న రద్దీ,శాంతి భద్రతల దృష్టిలో ఉంచుకొని ఈ పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ప్రజల్లో నమ్మకం పెంపొందించి, నేరాలను అరికట్టడమే తమ లక్ష్యం అని సీఐ జయచంద్ర తెలిపారు.

### విద్యుత్ సహకార సంఘం (రెస్కో)

## నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**

కుప్పం విద్యుత్ సహకార సంఘం (రెస్కో) నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. చెరువు కట్ట నుండి భారీ ర్యాలీతో ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభలో పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. రెస్కో పాలకవర్గం భాధ్యతతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని, రైతులకు సేవలను విస్తృతంగా అందించాలని స్పష్టం చేశారు. రెస్కోను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. 42 వేల ఇండ్లకు సోలార్ విద్యుత్ అందించడానికి కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. రెస్కోకు లైసెన్సు సైతం రెన్యూవల్ అయ్యిందని, సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళలకు సైతం వివిధ పాలకవర్గాలలో చోటు ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు మహిళలు కృతజ్ఞతలు తెలియచేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి కూటమి నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్ర కాఫీ బార్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్-04**






చిత్తూరు పట్టణంలో మిట్టూరు వద్ద , చిత్ర కాఫీ బార్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా గురువారం రోజు ఉదయము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రెండు రూపాయలకే, టీ మరియు కాఫీలను యాజమాన్యం చిత్తూరు ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాణ్యమైనటీ కాఫీలను చిత్తూరు ప్రజలకు అంద జేయవలసిందిగా తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవానికి టిడిపి నాయకులు, డిప్యూటీ మేయరు రాజేష్, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన స్టేట్ డైరెక్టర్లు



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**

పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డిని స్టేట్‌కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులైన వి.కోటకు చెందిన రంగనాథ్, గజేంద్రలు గురువారం కలసి సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా వీ.కోట మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎ.ఎం. రంగనాథ్‌ను, అదే మండలానికి చెందిన గజేంద్రను ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులైన విషయం తెలిసిందేపార్టీ కోసం పనిచేసిన తమ సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి పదవులకు ఎంపిక చేసిన స్థానిక శాసన సభ్యులను ఈ సందర్భంగా పలమనేరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలసి ఆయన్ను సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, మురుగేష్, చంద్ర శేఖర్ రెడ్డి, హరి, ఆనంద, వెంకటేష్, హేమకుమార్ తదితరులున్నారు.

## అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04 :**





జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందంగా ఏర్పాటు చేసి ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్నారు. వరసమోటర్ సైకిల్ దొంగతనాలు చేస్తున్న అంతర్‌జిల్లా ముద్దాయి సంతోష్ 48 వయసు బందీ అయ్యాడు.రేణిగుంట పట్టణ పోలీస్ స్టేషన్లో మోటార్ సైకిల్ చోరీ సంఘటనపై రేణిగుంట పోలీసులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుడు సంతోష్ వద్దనుండి 48 మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనపరచు కున్నారు. ముద్దాయి సంతోష్ ఇదివరకే పలు నేర చరిత్రలో కలిగి ఉన్నాడని ముద్దాయి నెల్లూరు చిత్తూరు మరియు తిరుపతి జిల్లాలో ఇప్పటి వరకు 64 కేసులలో నమోదయి ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్ విలువ 5,70,000 అంచనా స్వాదినం పరుచుకున్న మోటార్ సైకిల్లు రేణిగుంట, చంద్రగిరి,అలిపిరి, తిరుచానూరు భాకరాపేట, నెల్లూరు, రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులకి సంబంధించింది అన్నారు. బైక్ చోరి కేసులలో పురోగతి సాధించిన పోలీసులను జిల్లా ఎస్పీ ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం వారికి రివార్డులు అందజేశారు.

## ప్రజాస్వామ్య రక్షణ కోసం పోస్ట్ కార్డ్ ఉద్యమం



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**

అన్నమయ్యజిల్లా పీలేరు లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న "ఓట్–చోరీ" ఉద్యమానికి మద్దతుగా దేశప్రజాస్వామ్య రక్షణ కోసం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్రఉపా ధ్యక్షులు మద్దెల అమృత్ తేజ ఆధ్వర్యంలో రాష్ట్రపతికి పీలేరు పట్టణంలోని ప్రధాన తపాల కార్యాలయం దగ్గర ఉన్న పోస్ట్ బాక్స్ ద్వారా పోస్ట్ కార్డులు పంపించారు. ఈ సందర్భంగా "ఓటు హక్కుప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైనది.కానీ నకిలీ ఓటర్ల ద్వారా జరుగుతున్న ఓటు చోరీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్. యూ.ఐఅన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్, లోకేష్, యశ్వంత్, మహేంద్ర, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో

# ఎలక్షన్ జరగకూడదు సెలక్షన్ మాత్రమే జరగాలి

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**తెలుగుదేశం పార్టీలో చిన్న చిన్న మనస్పర్థలు ఉండొచ్చు ఆ మనస్పర్థలు పెట్టుకుని తెలుగుదేశం పార్టీకి దూరం కాకూడదు...**

**పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సూపర్ సక్సెస్ అయింది**

**గంగాధర నెల్లూరు నుంచి చిత్తూరు చిత్తూరు నుంచి పెనుమూరు వరకు సుమారు 500 వాహనాలతో భారీ ర్యాలీ**



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**
గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఒక కుటుంబం లాంటిది. ఆ కుటుంబంలో చిన్న చిన్న మనస్పర్థలు ఉండొచ్చు మనస్పర్థలు ఉన్నా తెలుగుదేశం పార్టీకి దూరంగా ఉండకూడదు ఇది నా సిద్ధాంతం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. గురువారం పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ్మ నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా గంగాధర్ నెల్లూరు మండల కేంద్రంలో అల్లి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 500 వాహనాలతో గంగాధర నెల్లూరు నుంచి చిత్తూరుకు వెళ్లి అక్కడ గాంధీ విగ్రహానికి నందమూరి తారక రామారావు విగ్రహానికి జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం చిత్తూరు నుంచి పెనుమూరు వరకు ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో ప్రతి గ్రామం వద్ద పూల వర్షంతో జననీరాజనంతో ఘనస్వాగతం పలికారు అనంతరం పెనుమూరు మార్కెట్ కమిటీ యార్డులో ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రభుత్వం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ మాజీ జడ్పీ చైర్మన్ భర్త చంద్రప్రకాష్ జనసేన ఇన్చార్జి పొన్న యుగంధర్ బిజెపి ఇన్చార్జి రాజేంద్రన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ మా అన్న గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నేను మొదటి సారిగా భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందాము అలాగే రానున్న లోకల్ బాడీ ఎన్నికలు జనవరిలో వస్తున్నాయి కావున అందరు కలిసికట్టుగా ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకునేలాగా సన్నద్ధం కావాలని తెలియజేశారు.. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నంద్రకాయలు ఎక్కువయ్యాయి ఒక ఎండ్రకాయ్ పైకి ఎక్కిందంటే పైకి ఎక్కిన దాన్ని కిందకు గుంజేస్తుంటాయి ఈ ఎండ్రకాయలను ఒకటిగా వస్తే ఇలాగే ఉంటుంది అందుకని నేను ఒక్కొక్క ఎండ్రకాయని ఒక్కొక్క పాత్రలో వేసేస్తున్నాను ఇలా పని చేయడం వల్ల అక్కడికక్కడే సైలెంట్‌గా ఉండిపోతాయి రాజకీయాల్లోకి కొత్తగా వచ్చాం సెటరేట్ చేయడానికి కొంత టైం పడుతుంది తొందరలోనే ఫిట్టింగ్ బ్యాచ్‌కి ఏ విధంగా సెట్ చేయాలో ఆ విధంగా సెట్ చేస్తాను, ఎక్కడ తగ్గే ప్రసక్తే లేదు కార్యకర్తలు మీరందరూ ధైర్యంగా ఉండాలా మీకు అండగా నేనున్నాను అని భరోసా ఇచ్చారు. అనంతరం రజనీకాంత్ డైలాగ్ చెప్పడంతో సభా ప్రాంగణం అంతా కేరింతలతో ఉత్సాహంగా చిరునవ్వులుతో అలరించింది అనంతరం పెనుమూరు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కృష్ణమ నాయుడు ఉపాధ్యక్షుడు అరుల్ నాదన్ అలాగే కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ చిత్తూరు మహిళా అధ్యక్షురాలు అరుణ తలారి రెడ్డప్ప రుద్రయ్య నాయుడు ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర నాయుడు,బాబు నాయుడు పాలసముద్రం టిడిపి యువ నాయకుడు తాళ్లూరి శివ పాలసముద్రం మహిళా నాయకురాలు ఇందిరమ్మ టిడిపి యువనేత హరీష్ యాదవ్, వెదురు కుప్పం మండలం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, పాచిగుంట శిల్ప,గుర్రప్ప నాయుడు మాజీ సర్పంచ్ కుప్పయ్య మునివర్ధనాయుడు రుద్రప్ప నాయుడు, కార్వేటి నగరం మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు మురళి రాజు, ఆరు మండలాల అధ్యక్షులు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డి ఎస్ నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**
డీఎస్ నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించారు. గురువారం సాంబయ్య కండిగాలో డీఎస్ నూతన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించి డిఎస్ వాటర్‌ను ఎమ్మెల్యే మొదటిసారిగా త్రాగారు ఈ ఆర్వో వాటర్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోవాటర్ తప్పనిసరిగా తాగాలని తెలియజేశారు. డిఎస్ వాటర్ ప్లాంట్ అధినేత సతీష్ దంపతులను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అభినందించి సన్మానించి సత్కరించారు. కొత్తపల్లి మిట్టక చెందిన టిడిపి నాయకుడు దాసరి సతీష్ చిత్తూరులో డి ఎస్ వాటర్ నూతన వాటర్ ప్లాంట్ పెట్టడం చాలా గర్వించదగ్గ విషయం ఇంకా ఉన్న స్థితికి ఎదగాలని సతీష్ ను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాందాస్ చిత్ర కాఫీ బార్, నిర్వాహకులు నవీన్, బి కే ఎన్ మునివర్ధనాయుడు రుద్రప్ప నాయుడు పాలసముద్రం టిడిపి యువ నాయకుడు తాళ్లూరి శివ, మాజీ సర్పంచ్ కుప్పయ్య, సూరి రెడ్డి, శశి సురేష్ ప్రేమ చిత్రయ్య జీవన్, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఏఎమ్ రంగనాథ్.

## శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రజానీకం.

**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 4:**






ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయిం చిన కార్పొరేట్ పదవుల్లో భాగంగా హౌస్ కార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్గా పలమనేరు నియోజకవర్గం వీ.కోట మండలం కుంభార్లపల్లి పంచాయతీ అనంతపురం గ్రామానికి చెందిన వీకోట మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఏయం రంగనాథను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నియోజకవర్గ లోని కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు అభిమానులు తండోపతండాలుగా తమ పార్టీ కార్యాలయం వద్దకు విచ్చేసి పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## సత్యమ్మ తల్లి నూతన విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**
అన్నమయ్యజిల్లా పీలేరు మండలంలోని గండబోయినపల్లిలో స్వయంభుగా వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో గురువారం నూతన విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన, ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి సద్దల చక్రపాణి దంపతులు తమ సొంత నిధులతో 12 అడుగుల ఎత్తు గల విగ్రహ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

## సింగిల్ విండో ద్వారా రైతులకు సేవలు అందించండి

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04 :**
సింగిల్‌విండో సొసైటీ చైర్మన్ మెంబర్లుగా ఎన్నికైనవారు అందుబాటులో ఉండి రైతులకు సేవలు అందించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచించారు. రేణిగుంట ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగరంగ వైభవంగా సింగిల్ విండో చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పార్టీని నమ్ముకుని 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ నమ్మకానికి పేరు, చిత్తశుద్ధి కలిగిన వీరికి పదవులు ఇవ్వడం చాలా ఆనందకరమన్నారు.సింగల్ విండో భవనానికి త్వరలోనే శ్రీకారం చేపడుతున్నామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పార్టీ నాయకులకు పార్టీలు ఎప్పుడు ద్రోహం చేయదు అని అన్నారు. రైతన్నలకు,పేదవారి హౌసింగ్ లోన్‌కు, సింగిల్ విండో సభ్యులు అర్హులైన ప్రతి ఒక్కరు వారికి సేవ చేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో సహకార బ్యాంకులో అనేక అక్రమాలు జరిగి, ప్రభుత్వం సొమ్ము అవినీతి జరిగిందని ఆరోపణ చేసారు.సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఘనస్వాగతం పలికి ఈ పదవి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఆర్ పురం సహకార సంఘ అధ్యక్షుడుగా

## పదవి బాధ్యత చేపట్టిన కామసాని నిరంజన్ రెడ్డి




**ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**
ఎస్ఆర్‌పురం మండల సహకార సంఘ అధ్యక్షుడుగా థామస్ అనే నిరంజన్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. గురువారం ఎస్ఆర్ పురం మండల సహకార సంఘ కార్యాలయంలో నూతన అధ్యక్ష అధ్యక్షులు ఎన్నికైన కామసాని నిరంజన్ రెడ్డి కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించే అనంతరం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సహకార సంఘ అధ్యక్షుడు కామసాని నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్ పురం మండల రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు అండగా ఉంటానని తెలియజేశారు. అనంతరం సహకార సంఘ అధ్యక్షుడు కామసాని నిరంజన్ రెడ్డిని మండల తెలుగుదేశం నాయకులు, అభిమానులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో.. డైరెక్టర్ నాగరాజు, ఎస్ఆర్ పురం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు రాజశేఖర్ నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ సురేష్ గుండయ్య బసిరెడ్డిపల్లి టిడిపి యువ నాయకుడు దొరస్వామి, బసిరెడ్డిపల్లి టిడిపి మైనారిటీ నాయకుడు ఖాదర్ బాషా పుల్లూరు బాబు, నోమేష్ రెడ్డి మునిరత్నం రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన విజయలక్ష్మి గ్రూప్ అధినేత దామోదర్ రెడ్డి.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**
వీ.కోట మండలం సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులను దుర్గామాత ఆలయ కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించడం అయినది. ఈ కార్యక్రమాన్ని విజయలక్ష్మి గ్రూప్స్ అధినేత విద్యా నికేతన్, సాయి పియు కళాశాల అధినేత డాక్టర్ ఎస్ ఆర్ దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు, దుశ్యాలవలు సమకూర్చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు, వీ.కోట మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రంగనాథ్, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, ఉప విద్యాశాఖ అధికారి మురుగేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ చైర్మన్ రంగనాథ్, డాక్టర్ ఎస్ ఆర్ దామోదర్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం జరిగినది.

## బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న

## బాధితులను పరామర్శించిన కోలా ఆనంద్



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04 :**
రేణిగుంట మండలంలోని గుత్తివారి పల్లి గ్రామస్థులు కలుషిత నీరు త్రాగడం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలాఆనంద్ పరామర్శించి, వారికి మెరుగైన వైద్యంఅందించాలని వైద్యులను ఆదేశించడం జరిగింది. తదనంతరం రేణి గుంట మండలం బీజేపీ యువనాయకులు కూరకాల్వ వేణుముదిరాజ్, బాధితులకు ఏర్పాటు చేసిన పండ్లు, ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లు పౌష్టికాహారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ చేతుల మీదుగా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధ్యతలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, మండల అధ్యక్షులు ప్రేమ్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజారాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, శ్రీకాంత్, పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కంజేరి రాజు చిత్రపటానికి నివాళులర్పించిన

# ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్‌పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 04:**
కాంజేరి రాజు చిత్రపటానికి ప్రభుత్వవిప్ గంగాధర్ నెల్లూరునియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పూలమాలవేసి నివాళుల ర్పించారు. జనసేనపార్టీ మండల ఉపాధ్య క్షుడు చందు అన్న కుమారుడు కంజేరీ రాజు గత శనివారం మృతి చెందారు. ఆరోజు ఎమ్మెల్యే అందుబాటులో లేని కారణంగా గురువారం మంగుంట గ్రామంలో ఉన్న జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు కంజేరు చందు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఓదార్చారు. రాజు కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు సహకార సంఘ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి,జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు టిడిపి యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి యువ నాయకుడు జీవన్ రెడ్డి నరసింహారెడ్డి జనార్దన్ రెడ్డి, ఫోటోగ్రాఫర్ చందు మాజీ సర్పంచ్ కుప్పయ్య నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ సింగల్ విండో డైరెక్టర్ నాగరాజు బూత్ కన్వీనర్ గజేంద్ర లోకేష్ ఎస్ఆర్ పురం మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడుగా గంగారాం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్**
శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో సాంఖ్యకశాస్త్ర అధ్యాపకుడుగా పని చేస్తున్న డాక్టర్ టి.గంగారాంను రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుని అవార్డుకు ఎంపిక చేశారు. విజయవాడలో శుక్రవారం జరగనున్న గురుపూజోత్సవం వేడుకల్లో గంగారాంకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రదానం చేయనుంది. ఉత్తమ అధ్యాపకుడుగా ఎంపికైన గంగారాంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజునాయుడు, అధ్యాపకులు అభినందించడం తో పాటు శుభాకాంక్షలు తెలిపారు.